సాక్షి గుంటూరు

గురువారం । 17 । ఆగస్టు । 2023



కాళీమాతకు విశేష పూజలు

ఫిరంగిపురం: 113 తాళ్లూరు గ్రామంలోని కాళీ మాత ఆలయంలో అమ్మవారికి అధిక శ్రావణ బహుళ అమావాస్యను పురస్కరించుకొని బుధవారం విశేష పూజలు చేశారు.



బండ్లమ్మవారి సేవలో ..

పిట్టలవానిపాలెం : బాపట్ల జిల్లా చందోలులోని బగళాముఖి అమ్మవారికి రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీ మోహన్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆలయానికి రూ.5 లక్షల విరాళం

వినుకొండ(నూజెండ్ల) : గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి గుడి పునర్నిర్మాణానికి యర్రగొండపాలెంకు చెందిన జి.సూర్యనారాయణ బ్రదర్స్ రూ. ఐదు లక్షల 116 విరాళం అందజేశారు.

న్యూస్‌రీల్

గుంటూరు తూర్పులో 59.2 మి.మీ వర్షం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు జిల్లాలో మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు అత్యధికంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 59.2 మిల్లీమీటర్లు వర్షం పడగా, అత్యల్పంగా తాడేపల్లి మండలంలో 1.2 మిల్లీమీటర్ల వర్షం పడింది. సగటున 17.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మండలాల వారీగా.. గుంటూరు పశ్చిమ 58.4, చేబ్రోలు 36.4, తెనాలి 31.2, ప్రత్తిపాడు 27.2, పెదకాకాని 27, దుగ్గిరాల 15.8, వట్టిచెరుకూరు 15.6, కొల్లిపర 8, పొన్నూరు 7.8, తాడికొండ 7.2, కాకుమాను 5.8, మంగళగిరి 4.2, మేడికొండూరు 4.1, ఫిరంగిపురం మండలంలో 3.8 మిల్లీమీటర్ల చొప్పున వర్షం పడింది.

నేటి నుంచి నర్సింగ్ సప్లిమెంటరీ పరీక్షలు

గుంటూరు మెడికల్ : గుంటూరు వైద్య కళాశాలలో గురువారం నుంచి జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ (జీఎన్‌ఎం) సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు వైద్య కళాశాలలో జరగనున్న సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా పలు నర్సింగ్ పాఠశాలల విద్యార్థులు హాజరు కానున్నారు. ఈ నెల 19 వరకు థియరీ పరీక్షలు, 26 నుంచి సెప్టెంబరు 4వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని, పరీక్షల చీఫ్‌ఎగ్జామినర్, జీజీహెచ్ సివిల్ సర్జన్ ఆర్‌ఎంఓ డాక్టర్ బత్తుల వెంకట సతీష్‌కుమార్ తెలిపారు.


ఎన్‌ఎంఎంఎస్ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

గుంటూరు ఎడ్యుకేషన్ : ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులను ఉపకార వేతనాలకు ఎంపిక చేసేందుకు ఉద్దేశించిన జాతీయ ప్రతిభా ఉపకార వేతన (ఎన్‌ఎంఎంఎస్) పరీక్షకు అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 15లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 3వ తేదీన రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో జరగనున్న పరీక్షకు ప్రభుత్వ, జెడ్పీ, ఎయిడెడ్, మున్సిపల్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలతో పాటు మోడల్ హైస్కూళ్లలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. జనరల్, బీసీ విద్యార్థులు రూ.100, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.50 చొప్పున పరీక్ష ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు. పూర్తి వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్‌ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ సైట్‌తో పాటు సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలను సంప్రదించాలని సూచించారు.

నవోదయ దరఖాస్తుకు నేటితో ఆఖరు

నరసరావుపేట ఈస్ట్: జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష రాసేందుకు ఈ నెల17వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని, మండల విద్యాశాఖాధికారులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ తమ పరిధిలోని విద్యార్థులను నవోదయ పాఠశాలల ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం బుధవారం 519.10 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్‌ఎల్‌బీసీకి 450 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 862.00 అడుగుల వద్ద ఉంది.

నిమ్మకాయల ధరలు



తెనాలి టౌన్ : గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో బుధవారం క్వింటా నిమ్మకాయల కనిష్ట ధర రూ. 2,200, గరిష్ట ధర రూ. 4 వేలు, మోడల్ ధర రూ. 3 వేల వరకు పలికింది.

ఆహారశుద్ధి.. త్రికరుణసిద్ధి

- జిల్లాకు 280 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు
- ఒక్కో యూనిట్‌కు 35 శాతం సబ్సిడీ
- యూనిట్ విలువలో 90 శాతం బ్యాంక్ రుణ సదుపాయం
- 10 శాతమే లబ్ధిదారుడి వాటా
- ఇప్పటికే జిల్లాలో 54 యూనిట్ల ఏర్పాటు



నరసరావుపేటలో ఏర్పాటు చేసిన మసాలా కారం పొడుల యూనిట్

సాక్షి, నరసరావుపేట: పల్నాడులో ఊరూరా సూక్ష్మ, చిన్న తరహా ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశం ఉండటంతోపాటు మరో పది మందికి ఉపాధి కల్పించే ఆస్కారం ఉంది. రైతులు పండించే వ్యవసాయ, ఉద్యాన, వాణిజ్య పంటలకూ గిరాకీ పెరుగుతుంది. రైతుల ఉత్పత్తులకు అదనపు విలువ జోడించడం ద్వారా మార్కెటింగ్ లభిస్తుంది. తమకు నచ్చిన చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు యువతకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోంది. ఓ వైపు చదువుకున్న వారికి జాబ్ మేళాల ద్వారా డీఆర్‌డీఏ నేతృత్వంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సర్కారు మరోవైపు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి ఉపాధి మార్గాలు చూపుతోంది. దీనిలో భాగంగా జిల్లాకు 280 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు చేసింది.

35 శాతం సబ్సిడీ

ఒక్కో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను గరిష్టంగా రూ.29.75 లక్షల పరిమితితో ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందులో 35 శాతం సబ్సిడీ. ఇది గరిష్టంగా రూ.10 లక్షల వరకు వర్తిస్తుంది . యూనిట్ విలువలో కేవలం 10 శాతం లబ్ధిదారుడు చెల్లిస్తే, మిగిలిన 90 శాతం బ్యాంకు రుణం అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ తరఫున ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధ పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం ద్వారా ప్రభుత్వం చేయూతనందిస్తోంది. ఉద్యానశాఖ అధికారుల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. వారు ఆన్‌లైన్ చేసిన తర్వాత సంబంధిత బ్యాంక్‌కు సమర్పిస్తారు. లబ్ధిదారులు ఆధార్ కార్డుతోపాటు పాన్‌కార్డు, స్థాపించబోయే పరిశ్రమల వివరాలు, అవసరమైన భూమి, ఆరు నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. 18 ఏళ్లు నిండిన వారు ఈ పథకానికి అర్హులు.



బేకరీ ఉత్పత్తులను తయారు చేస్తున్న మహిళలు

54 యూనిట్లు ఏర్పాటు

పల్నాడు జిల్లాలో ఇప్పటివరకు 54 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటయ్యాయి. మరో 226 యూనిట్లను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు యత్నిస్తున్నారు. ఈ పథకం ద్వారా బియ్యపు పిండి, అప్పడాలు, పచ్చళ్లు, పసుపుపొడి, కారంపొడి, మసాల పొడులు, కంది, మినప పప్పు, నూనెలు, తేనె, బేకరీ ఉత్పత్తులు, అటుకులు, పాప్‌కార్న్, పాల ఉత్పత్తులు, ఐస్‌క్రీం, చిప్స్, అల్లం, వెల్లుల్లి పేస్ట్ వంటి యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చు.

యువత సద్వినియోగం చేసుకోవాలి



యువత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి. మీ ప్రాంతంలోనే వ్యాపారం చేసుకుంటూనే మరో పదిమందికి ఉపాధి కల్పించామన్న తృప్తి లభిస్తుంది. పల్నాడులో ఉన్న అపారమైన వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు విలువలు జోడించడం వల్ల మెరుగైన మార్కెటింగ్ లభించనుంది. 35 శాతం సబ్సిడీ లభించే ఈ పథకం ద్వారా ఇప్పటికే జిల్లాలో 54 యూనిట్లను నెలకొల్పాం. అర్హత ఉన్న వారు ఉద్యానశాఖ ద్వారా సంప్రదించండి.

– శివశంకర్ లోతేటి, కలెక్టర్, పల్నాడు

స్వీట్స్ తయారీ యూనిట్ ప్రారంభించా



ప్రభుత్వ సహకారంతో స్వీట్స్ తయారీ యూనిట్ రూ.10 లక్షలతో ఏర్పాటు చేశా. ప్రభుత్వం సబ్సిడీ, రుణ సదుపాయం కల్పించింది. ప్రస్తుతం కోవా, కాజ, లడ్డూ మొదలైన స్వీట్స్ తయారుచేసి విక్రయిస్తున్నా. మరో ఐదారుమందికి ఉపాధి కల్పిస్తున్నా.

– జి.వెంకటేశ్వరరావు, బరంపేట, నరసరావుపేట

ప్రకృతి సేద్యం సామాజిక బాధ్యత కావాలి

రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయకుమార్



కొరిటెపాడు(గుంటూరు): సుస్థిర ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని, దీనిని ఓ సామాజిక బాధ్యతగా గుర్తించాలని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయకుమార్ సూచించారు. వాతావరణంలో శరవేగంగా వస్తున్న మార్పుల దృష్ట్యా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత అందరిపైనా ఉందన్నారు. గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ అసోసియేట్లు, ఆదర్శ మండలాల సిబ్బందికి నిర్వహించ తలపెట్టిన మూడు రోజుల రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం విజయకుమార్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో నేల, మనుషుల ఆరోగ్యం బాగుండాలంటే ప్రకృతి వ్యవసాయం సరైన మార్గమని పేర్కొన్నారు. బహుళ పంటల సాగు విధానంపైనా దృష్టిపెట్టాలని సూచించారు. రైతు సాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి బి.రామారావు మాట్లాడుతూ తమ సంస్థ నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ప్రతి అంశాన్నీ సిబ్బంది బాగా అర్థం చేసుకోవాలని సూచించారు. రైతు సాధికార సంస్థ సీనియర్ సలహాదారు జి.మురళీధర్ మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణ కార్యక్రమ నిర్వహణకు చక్కటి ప్రణాళిక రచించామని చెప్పారు. కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ప్రతినిధులు చక్రవర్తి, నరేంద్ర ఖండే, ప్రభాకర్, వెంకట్రావు, సుధాకర్, ధర్మేంద్ర, విశ్వేశ్వరరావు, ప్రవీణ్, సురేష్, రాము, అరుణ, వ్యవసాయ శాఖ అధికారులు గోపిచంద్, రమణారెడ్డి, 26 జిల్లాల ప్రకృతి వ్యవసాయ అసోసియేట్‌లు, ఆదర్శ మండలాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లకు జీజీహెచ్‌లో ప్రత్యేక ఓపీ

ఎమ్మెల్యే ముస్తఫా



ప్రత్యేక ఓపీని ప్రారంభిస్తున్న ఎస్పీ సరిత, ఎమ్మెల్యే ముస్తఫా, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

గుంటూరు మెడికల్: ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా చెప్పారు. బుధవారం జీజీహెచ్‌లో ట్రాన్స్‌జెండర్ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓపీని ట్రాన్స్‌జెండర్స్ ప్రొటెక్షన్ సెల్ నోడల్ అధికారి, ఎస్పీ కె.జి.వి.సరిత, ఎమ్మెల్యే ముస్తఫా ప్రారంభించారు. ముస్తఫా మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు. సమాజంలో వీరంతా అనేక అవమానాలకు గురవుతున్నారని, వీరు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని వెల్లడించారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ల విషయంలో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. వారికి అవసరమైన రేషన్ కార్డులు అందించేలా కృషి చేస్తోందన్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. ఎస్పీ సరిత మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రత్యేక ఓపీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లు చదువుకుని ఉన్నత స్థానాన్ని చేరుకోవాలన్నారు. ఓపీలో ఒక డాక్టర్, నర్సు, సిబ్బంది ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డి.ఎస్.ఎస్.శ్రీనివాస ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్‌ఎంఓ డాక్టర్ బత్తుల వెంకట సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బి.కిరణ్ రాజు, ఆర్‌కే ఫౌండేషన్ చైర్‌పర్సన్ రమ కిరణ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని తిరుగులేని శక్తిగా చేద్దాం

- రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుదాం
- బాపట్ల జిల్లా నేతలకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి దిశానిర్దేశం



సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునతో సమావేశమైన విజయసాయిరెడ్డి

సాక్షి ప్రతినిధి, బాపట్ల: జిల్లాలో పార్టీని తిరుగులేని శక్తిగా నిలిపి, రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయకేతనం ఎగురవేసేలా ముందుకు సాగాలని వైఎస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. రెండురోజుల జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం బాపట్లకు చేరుకున్న విజయసాయిరెడ్డి స్థానిక కోన భవన్‌లో పార్టీ నేతలతో సమావేశమయ్యారు. రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున (వేమూరు), ఎంపీ మోపిదేవి వెంకటరమణ (రేపల్లె), ఆమంచి కృష్ణమోహన్(పర్చూరు), బాచిన కృష్ణ చైతన్య (అద్దంకి), కరణం వెంకటేష్, బలరాం (చీరాల)లతో విజయసాయిరెడ్డి విడివిడిగా సమావేశమయ్యారు. బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ పోతుల సునీత, మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుతోనూ మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితులు, ఆయా నియోజకవర్గాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల వివరాలను, పార్టీ అనుబంధ విభాగాల కమిటీ నియామకాల గురించి అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గస్థాయిలో ద్వితీయ, తృతీయ స్థాయి నాయకుల మధ్య సమన్వయం తదితర అంశాలపై ఆయన ఆరా తీశారు. నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలో పార్టీని తిరుగులేని శక్తిగా నిలపాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లాలోని నియోజకవర్గ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల్లో జరుగుతున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. గురువారం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నాయకులతో సమీక్షలు నిర్వహించనున్నారు.

ఎమ్మెల్యే ఆర్కే అభినందనీయులు



రోడ్డును ప్రారంభిస్తున్న డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి చిత్రంలో ఎమ్మెల్యే ఆర్కే

- డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి
- సర్దార్ వల్లభాయ్ పటేల్ రోడ్డు ప్రారంభం

మంగళగిరి: నగరంలో నిర్మిస్తున్న రోడ్లకు స్వాతంత్య్ర సమరయోధుల పేర్లు పెడుతున్న ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి(ఆర్కే) అభినందనీయులని డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి కొనియాడారు. రూ.2.30 కోట్లతో సెంటర్ డివైడర్ లైటింగ్‌తో అభివృద్ధి చేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు పెట్టిన నగరంలోని ఆరో ఏపీఎస్పీ బెటాలియన్ బీటీ రోడ్డును డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి బుధవారం ఎమ్మెల్యే ఆర్కేతో కలిసి ప్రారంభించారు. అక్కడే ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆర్కే ఆవిష్కరించారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ బెటాలియన్‌కు వెళ్లే శ్రీరామనగర్ రోడ్డు గోతులమయమై ఉండడంతో ఎమ్మెల్యే ఆర్కే వెంటనే బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయించారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ స్థానికుల వినతి మేరకు ఈ రోడ్డుకు నగరపాలక సంస్థ నుంచి రూ.2.30 కోట్లు కేటాయించి పనులు పూర్తిచేసినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి ఉషారాణి, నగర కమిషనర్ యు.శారదాదేవి, ఐజీ పాలరాజు, కమాండెంట్ కెవీఎస్‌వీ సుబ్బారెడ్డి, ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, నగరపాలక సంస్థ ఎస్‌ఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ కృష్ణారెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం మత్తులో కారుతో టీడీపీ కార్యకర్తల హల్‌చల్

- నులకపేట వద్ద బైక్‌ను ఢీకొట్టి కారు వదిలి పరారీ
- ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు



గాయపడ్డ యువకులు



ప్రమాదానికి కారణమైన కారు

మంగళగిరి: లోకేష్ యాత్రలో పాల్గొనేందుకు విజయవాడ నుంచి కారులో వచ్చిన నలుగురు యువకులు మద్యంమత్తులో హల్‌చల్ చేశారు. ఓ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి ప్రమాదానికి కారణమయ్యారు. ఈ దుర్ఘటన బుధవారం జరిగింది. తాడేపల్లి పోలీసుల కథనం ప్రకారం.. విజయవాడ నుంచి కలకాల తేజశ్రీ విష్ణు వర్ధన్ చౌదరి మరో ముగ్గురితో కలిసి లోకేష్ బస చేస్తున్న నగరంలోని యర్రబాలెంకు చేరుకున్నారు. మద్యం పూటుగా తాగి కారులో టీడీపీ జెండాలతో తిరుగుతూ గలాభా సృష్టించారు. తాడేపల్లి నులకపేట వద్ద విజయవాడకు చెందిన ఏసీ మెకానిక్‌లు బి.గోపి, పి.రాఘవేంద్ర ద్విచక్రవాహనంపై వెళ్తుండగా చౌదరి కారుతో వేగంగా ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. ఫలితంగా గోపి, రాఘవేంద్ర గాయపడ్డారు. స్థానికులు ఘటనాస్థలికి చేరుకునేలోపు చౌదరి అతని స్నేహితులు కారు వదిలి పరారయ్యారు. స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కారును స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుంటూరు-బీబీనగర్ డబ్లింగ్ ప్రాజెక్ట్‌కు కేంద్రం ఆమోదం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌ఎం రామకృష్ణ చిత్రంలో రైల్వే అధికారులు

డీఆర్‌ఎం రామకృష్ణ

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని గుంటూరు–బీబీనగర్ మధ్య 239 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులకు రూ.2,853.23 కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని గుంటూరు రైల్వే డివిజన్ డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ తెలిపారు. స్థానిక పట్టాభిపురంలోని డివిజనల్ డీఆర్‌ఎం కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గుంటూరు–బీబీనగర్ లైన్ గుంటూరు, పల్నాడు జిల్లాల మీదుగా వెళ్తుందని, ఈ రెండు జిల్లాల ప్రయాణికులకు మేలు కలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం శ్రీనివాస్, సైమన్, సీనియర్ డీసీఎం దినేష్‌కుమార్ డివిజన్ రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐలకు సీఐలుగా ఉద్యోగోన్నతులు

నగరంపాలెం(గుంటూరు వెస్ట్): గుంటూరు రేంజ్‌లోని పలువురు ఎస్‌ఐలకు సీఐలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ గుంటూరు రేంజ్ ఐజీ జి.పాలరాజు ఉత్తర్వులు జారీచేశారు.

ఎస్‌ఐ పేరు	విభాగం	జిల్లా/ యూనిట్
ఎ.భాస్కర్	డీఎస్‌బీ	పల్నాడు
ఎస్.వెంకటేశ్వరరావు	నరసరావుపేట వన్‌టౌన్ పీఎస్	పల్నాడు
పోలూరి శ్రీనివాసరావు	రైల్వేస్	రైల్వేస్
ఎస్.నాగూర్ మీరా సాహెబ్	దిశ పీఎస్	గుంటూరు
జె.అనురాధ	అరండల్‌పేట పీఎస్	గుంటూరు
ఇ.నారాయణ	లాలాపేట పీఎస్	గుంటూరు
కె.అజయ్‌కుమార్	దిశ పీఎస్	ప్రకాశం
కుమ్మరి శ్రీనివాసరావు	నల్లపాడు పీఎస్	గుంటూరు
జి.వెంకట నారాయణ	పీటీసీ	పీటీసీ ఒంగోలు
డి.వెంకటేశ్వరరావు	కోవూరు పీఎస్	ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా
సీహెచ్.రాంబాబు	ఇంటెలిజెన్స్	ఇంటెలిజెన్స్
కె.మల్లిఖార్జున	పొదిలి పీఎస్	ప్రకాశం జిల్లా
మేడా శ్రీనివాసరావు	ఎస్‌సిఆర్‌బి, సీఐడీ	సీఐడీ
ఆవుల వెంకటేశ్వర్లు	లింగసముద్రం పీఎస్	ఎస్‌పీఆర్ నెల్లూరు జిల్లా
సిహెచ్.ఐ.ఎస్.శ్రీనివాసరావు	రైల్వేస్	రైల్వేస్
బి.సుబ్బనాయుడు	అరండల్‌పేట పీఎస్	గుంటూరు

20న ఏపీ, తెలంగాణ ఓపెన్ టెన్నిస్ టోర్నీ

విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఓపెన్ ప్రైజ్ మనీ టెన్నిస్ టోర్నమెంట్‌ను ఈ నెల 20న విజయవాడ రూరల్ మండలం నిడమానూరులోని స్టార్ టెన్నిస్ అకాడమీలో నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ కె.డి.గోపాల్ తెలిపారు. గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్, మాన్వి ఇంటీరియర్ కాన్సెప్ట్స్, స్టార్ టెన్నిస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అండర్–12, 14, 16 విభాగాల్లో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ నెల 18వ తేదీ లోపు పేర్లను రిజిస్టర్ చేసుకోవాలన్నారు. విజేతలకు నగదు బహుమతితోపాటు, ట్రోఫీలు, సర్టిఫికెట్‌లు అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 99899 94099, 70750 66789ను సంప్రదించాలని సూచించారు.

నేడు హ్యాండ్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

విజయవాడస్పోర్ట్స్: రాష్ట్ర సీనియర్ పురుషుల హ్యాండ్‌బాల్ పోటీలకు ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి కృష్ణాజిల్లా జట్లను విజయవాడ వన్‌టౌన్‌లోని కేబీఎన్ కాలేజీలో ఈ నెల 17వ తేదీ గురువారం ఎంపిక చేస్తున్నట్లు కృష్ణాజిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎన్.వంశీకృష్ణప్రసాద్ తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు మధ్యాహ్నం మూడు గంటలకు ఎంపిక ప్రాంగణంలో రిపోర్ట్ చేయాలన్నారు. ఎంపికైన జట్టు ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు ఒంగోలులో జరిగే ఎనిమిదో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు.

దుర్గగుడి హుండీ ఆదాయం రూ.2.28 కోట్లు



కానుకలు లెక్కిస్తున్న దేవస్థాన సిబ్బంది

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా రూ.2.28 కోట్ల నగదును కానుకలు, మొక్కుబడుల రూపంలో సమర్పించారు. అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలు, మొక్కుబడులు, ముడుపులను బుధవారం మహామండపం ఆరో అంతస్తులో లెక్కించారు. 14 రోజులకు గాను రూ.2,28,24,147 నగదుతో పాటు 557 గ్రాముల బంగారం, 5.210 కిలోల వెండి లభ్యమైనట్లు ఆలయ ఈవో భ్రమరాంబ పేర్కొన్నారు. రోజుకు సరాసరిన రూ.16.3 లక్షలు హుండీల ద్వారా దేవస్థానానికి ఆదాయం వచ్చిందని వివరించారు. ఇక ఈ–హుండీ ద్వారా దేశంలోని వివిధ ప్రదేశాల నుంచి భక్తులు రూ.82,018 విరాళాలను దేవస్థానానికి సమర్పించారు. కానుకల లెక్కింపును చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు చింకా శ్రీనివాసులు, దేవస్థాన అధికారులు అనురాధ, జి. శ్రీనివాస్ పర్యవేక్షించారు. లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సేవా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల విస్తృత తనిఖీలు


సమీక్ష చేస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసబాబు

గుంటూరు ఈస్ట్: నగర విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం, ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో డీ–2 సెక్షన్ పరిధిలోని నల్లచెరువు, ఏటుకూరు రోడ్డు, ఏటుకూ రు గ్రామాల్లో బుధవారం విస్తృత తనిఖీలు నిర్వ హించారు. 61 మంది అధికా రులు, 153 మంది సిబ్బంది, 61 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. 4,647 సర్వీసు లను తనిఖీ చేసి అను మతి లేకుండా నేరుగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 236 సరీ ్వసులు కలిగిన వారికి రూ.13.55 లక్షల అపరాధ రుసుము విధించారు. అనుమతించిన కేటగిరి కాక, ఇతర కేటగిరీల్లో విద్యుత్ వాడుతున్న ఇరు వురికి రూ. 10వేలు జరిమానా విధించారు. అను మతించిన లోడుకంటే అదనంగా విద్యుత్ వాడు తున్న 229 మందికి రూ.13.15 లక్షలు, అసలైన వాడకంకంటే బిల్లు తక్కువగా ఇవ్వబడిన ఐదు సర్వీసులను గుర్తించి రూ. 30వేలు జరిమానా విధించారు. ఈసందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజి నీర్ టి.శ్రీనివాసబాబు మాట్లాడుతూ విద్యుత్ సర్వీసుల తనిఖీలు భారత విద్యుత్ చట్టానికి లోబడి ఉంటాయన్నారు. వినియోగదారులు వారి ప్రాంగణాల్లో ఉండే విద్యుత్ మీటర్లకు తప్ప నిసరిగా సీలు ఉండేలా నిర్ధారించుకోవాలన్నారు. సీలు లేకపోయినా, తుప్పుపట్టినా, ఊడిపోయినా వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి రాతపూ ర్వకంగా తెలియజేయాలన్నారు. విద్యుత్ చౌర్యం నిర్ధారించి కేసు నమోదు చేయడం జరుగుతోంద న్నారు. పనిచేయని మీటరు నుంచి విద్యుత్ వాడుకున్న ఉండవలసిన మీటరుకు బదులు వేరే మీటరు ఏర్పాటు చేసి సీలులేకపోయినా విద్యుత్ చౌర్యం నిర్ధారణ అయినట్లు భావించడం జరుగు తోందన్నారు. మొదటిసారి తప్పిదానికి కాంపౌం డింగ్ పద్ధతిలో అపరాధ రుసుము చెల్లిస్తే కేసు నుంచి విడిచిపెడతారన్నారు. రెండోసారి తప్పి దానికి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించడం జరుగుతోందని చెప్పారు. అపరాధ రుసుము చెల్లించలేని పరిస్థితుల్లో రెవెన్యూ రికవరీ చట్టం ఉపయోగించి ఆస్తులు జప్తు చేస్తారన్నారు. మొదటి సారి తప్పిదానికి మూడు రెట్లు, రెండో సారి తప్పిదానికి ఆరు రెట్లు జరిమానా విధి స్తారని చెప్పారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమన్నారు. విద్యుత్ చౌర్యం జరిగితే 9440812263, 9440812360, 9440812361 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. దాడుల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.సూర్యప్రకాష్, డీఈఈ ఎం.రవికుమార్, కె.రవికుమార్, డి.రాజమోహన్ రావు, ఏఈలు కె.కోటేశ్వరరావు, ఎ.దివ్యారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై హర్షం

- ఇచ్చిన మాట నెరవేర్చిన సీఎం వైఎస్ జగన్
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీజే గాంధీ

గుంటూరు ఎడ్యుకేషన్: కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకుల జీవితాల్లో వెలుగులు నింపిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు అధ్యాపక సంఘ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి బీజే గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 2014 జూన్ 2వ తేదీకి ముందు నియమితులైన కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయడం ద్వారా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని తు.చ. తప్పకుండా అమలు పర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని అన్నారు. గత పాలకులు ప్రవేశపెట్టిన కాంట్రాక్టు వ్యవస్థలో, ప్రధానంగా విద్యావ్యవస్థలో కాంట్రాక్టు అధ్యాప కులు, ఉపాధ్యాయులు అనే బానిస వ్యవస్థను లేకుండా చేయడంపై వారందరు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. భారతదేశంలోనే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడమనే నూతన ఒరవడికి సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. విద్యావ్యవస్థలో 12 నెలలకు వేతనాల చెల్లింపు పద్ధతిని ప్రవేశపెట్టడం ద్వారా కాంట్రాక్టు అధ్యా పకులకు భరోసా కల్పించిన సీఎం వైఎస్ జగన్ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు అధ్యాపకులు, ఉద్యోగుల జీవితాలు ఆనందోత్సా హాలను వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. సీఎం దృష్టికి తీసుకెళ్లడంలో కృషి చేసిన ఎమ్మెల్సీలు టి.కల్పలతారెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో పాటు ఏపీ జీఈఎఫ్ చైర్మన్ కాకర్ల వెంకట్రామిరె డ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

ఇంటింటి సర్వేకు సహకరించండి

- రాజకీయ పార్టీల నేతలు, బూత్ ఏజెంట్లు ఓటర్ల వివరాలు చెక్ చేసుకోవచ్చు
- జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి


అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి

గుంటూరు వెస్ట్: ఓటర్ల జాబితా వెరిఫికేషన్‌లో రాజకీయ పార్టీల నాయకులు చెప్పిన అంశాలను అధికారులు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఎం.వే ణుగోపాల్ రెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికలకు పటిష్ట విధానాలతో పారదర్శకమైన ఓటర్ల జాబి తాను తయారు చేయాలని పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన అధికారుల, ప్రజాప్రతి నిధుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్–2024లో భాగంగా ప్రతి రోజూ బీఎల్ఓలు డోర్ టు డోర్ సర్వే చేస్తున్నారన్నారు. దీనికి ప్రజలు సంపూర్ణ సహకారమందించాలని కోరారు. బీఎల్ఓలు చేస్తున్న డోర్ టు డోర్ సర్వేలో ఏమైనా ఇబ్బందులుంటే రాజకీయ పార్టీ నాయ కులు అధికారుల దృష్టికి తీసుకొస్తే వాటిని పరిశీ లిస్తారన్నారు. వెరిఫికేషన్ సమయంలో ప్రజాప్ర తినిధులు, బూత్ ఏజెంట్లు పాల్గొని సక్రమమైన ఓటర్ల లిస్టులు తయారు చేసే విధంగా కృషి చేయా లన్నారు. 18 ఏళ్లు నిండిన వారు తప్పకుండా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఒకే డోర్ నెంబర్‌పై సంఖ్యకు మించిన ఓటర్లు ఉం టే తొలగించాలన్నారు. ఒకే డోర్ నెంబర్‌పై ఉన్న కుటుంబ సభ్యుల్లో కొందరికి ఒక పోలింగ్ బూత్ మరి కొందరికి మరో బూత్‌లో ఓట్లు ఉంటున్నాయ న్నారు. దీనిని సరిచేసుకోవాలని సూచించారు. మర ణించిన వారి వివరాలు ఆయా కుటుంబ సభ్యులు బీఎల్వోలకు తెలపాలని కోరారు. రాజకీయ నాయకులకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ వివరించారు. జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, జీఎంసీ కమిష నర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డీఆర్వో చంద్రశేఖరరావు, గుంటూరు ఆర్డీఓ ప్రభాక రరెడ్డి, జిల్లా అధికారులు, రాజకీయ పార్టీల ప్రతిని ధులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలి...

గుంటూరు వెస్ట్: అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు నిరంతరం ప్రక్రియని వీటిని జిల్లా అధి కారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలె క్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నిర్వ హించిన వర్చువల్ సమావేశంలో కలెక్టర్ మాట్లా డుతూ నియోజకవర్గాల్లో అమలవుతున్న అభివృద్ధి పనులతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఇచ్చిన హామీలకు సంబంధించిన పనులను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో నిర్మాణం లో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మా ణాలు వచ్చే నెల 15 నాటికి పూర్తి చేసి అమలులోకి తీసుకురావాలన్నారు. జగనన్న కాలనీల్లోని ఇళ్ల నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పన ఆగకూడద న్నారు. అమ్మ ఒడికి సంబంధించి ఈకేవైసీ శుక్రవారం నాటికి పూర్తి చేయాలని చెప్పారు. బడి మానేసిన పిల్లలను తిరిగి చేర్పించే పనులు మరింత వేగంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. స్థానిక కలె క్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుంచి జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, డీఆర్వో చంద్రశే ఖరరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాల అమలుకు చర్యలు తీసుకోవాలి..

గుంటూరు వెస్ట్: రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ఆదేశా లను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించి అమ లుకు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలె క్టర్ జి.రాజకుమారి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వ హించిన అధికారుల సమావేశంలో జేసీ మాట్లా డుతూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్), నీటి వన రుల అన్యాక్రాంతాలతోపాటు ఇతర అంశాలపై న్యాయ స్థానాలు ఇచ్చిన తీర్పులను అమలు చేయాలన్నారు. కౌంటర్ దాఖలు చేసే కేసులపై లీగల్ టీమ్ సలహాలను తీసుకుని ముందుకు వెళ్లా లన్నారు. దీంతోపాటు ప్రభుత్వ భూములు, వనరులు అక్రమార్కుల పాలు కాకుండా చూసుకో వాల్సిన బాధ్యత శాఖాధిపతులపైనే ఉందన్నారు. ఎటువంటి ఇబ్బందులున్నా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డీఆర్ఓ చంద్రశేఖరరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

24న జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపిక

గుంటూరు వెస్ట్ (క్రీడలు): అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 24న స్థానిక బీఆర్ స్టేడియంలో అండర్–14, 16, 18, 20 బాల బాలికల, యువతీ, యువకుల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహిస్తామని కార్య దర్శి జీవీఎస్ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభ కనబరచిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 23 సాయంత్రంలోపు స్టేడియంలో తమ వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్, రెండు ఫొటో లతో పోటీల్లో పాల్గొనాలన్నారు.

29న గ్లోబల్ స్పోర్ట్స్ అవార్డ్స్..

గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 29న గ్లోబల్ స్పోర్ట్స్ అవార్డ్స్ అందిస్తామని ఫౌండేషన్ కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. గత పదేళ్లుగా ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నామన్నారు. క్రీడాకారులు, స్పోర్ట్స్ జర్నలిస్టులు, కోచ్‌లు ఇలా క్రీడలకు సేవ చేసిన వారిని ఎంపిక చేస్తామని చెప్పారు.

యార్డులో 41,997 బస్తాల మిర్చి విక్రయం

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డు కు బుధవారం 40,484 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 41,997 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకా ల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,500 నుంచి 25,000 వరకు లభించింది. ఏసీ కామన్ రకం క్వింటాలుకు రూ.9,000 నుంచి రూ.24,200 వరకు పలికింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.10,000 నుంచి 24,500 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.14,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 10,370 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

20 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

నరసరావుపేట ఈస్ట్: ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తెనపల్లి రోడ్డులోని డీఎస్ఏ స్టేడియంలో నిర్వహించనున్న ర్యాలీకి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ఆర్మీ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు తరలిరానున్నారని తెలి పారు. ఆర్మీ ర్యాలీ నిర్వహించే డడీఎస్ఏ స్టేడియం లోకి ఆయా తేదీలలో సాధారణ పౌరులకు అనుమతి లేదని చెప్పారు. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ర్యాలీ పూర్తయిన అనంతరం ప్రజలను స్టేడి యంలోకి ఎప్పటిలాగానే అనుమతిస్తారని చెప్పారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు బలవన్మరణం

తెనాలిరూరల్: రైళ్ల కింద పడి వేర్వేరు ఘటనల్లో ఇద్దరు బలవన్మరణానికి పాల్ప డ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. తెనాలిలోని మల్లెపాడు గేటు సమీపంలో బుధవారం సుమారు 55 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న గుర్తు తెలియని మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. మరో ఘటనలో కొలనుకొం డ వంతెన సమీపంలో సుమారు 25 నుంచి 30 ఏళ్ల మధ్య వయసున్న గుర్తు తెలియని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఘటనా స్థలాలను తెనాలి జీఆర్పీ పోలీసులు పరిశీలించారు. మృతదేహాలను తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యను హత్య చేసిన భర్త

చీరాల: కుటుంబ కలహాల నేపథ్యం లో భార్యను గొంతు నులిమి హత్య చేసిన ఘటన చోటుచేసుకుంది. పోలీ సులు తెలిపిన వివరాలు... వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం తిప్పాలకట్ట గ్రామానికి చెందిన అమ ర్తలూరి రోహిణికి వేటపాలెం మం డలం కొత్తపేట పంచాయతీ రోశ య్య కాలనీకి చెందిన దక్కుమళ్ల పవన్‌కల్యాణ్‌తో గత ఏడాది సెప్టెం బర్‌లో వివాహం అయింది. ఇద్దరికి కొంతకాలం మనస్పర్ధలున్నాయి. త రచూ గొడవలు పడుతూ ఇరు కు టుంబ సభ్యులకు ఫిర్యాదు చేసు కున్నారు. ఇద్దరి మధ్య పెద్దలు సఖ్య త కుదిర్చారు. మంగళవారం రాత్రి భార్యభర్తలిద్దరూ ఘర్షణ పడ్డారు. ఘర్షణలో భార్య రోహిణిని గొంతు నులిమి హత్య చేసినట్లు భర్త అనం తరం పోలీసులకు లొంగిపోయాడు. ఘటనా స్థలాన్ని డీఎస్పీ పి.ప్రసాద రావు పరిశీలించారు. అయితే మృ తిరాలి తల్లిదండ్రులు మాత్రం మృ తికి ముందు కూడా తమ బిడ్డ తమతో ఏడుస్తూ ఫోన్‌లో మాట్లాడిం దని చెబుతున్నారు. భర్త మద్యానికి బానిసై నిత్యం అనుమానిస్తూ ఘర్ష ణకు దిగేవాడని ఆరోపించారు. ఈ మేరకు టూటౌన్ ఎస్ఐ చంద్రావతి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

సెల్‌ఫోన్ షాపులో భారీ చోరీ

వినుకొండ టౌన్: పట్టణంలోని ఓ మొబైల్ షాపులో భారీ చోరీ ఘటన బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. షాపు నిర్వాహకుడు కొత్త మాసు గురుప్రసాద్ తెలిపిన వివరా లు... స్థానిక లాయర్స్ స్ట్రీట్‌లోని కింగ్ మొబైల్స్ దుకాణం షట్టర్‌కు వేసిన తాళాలను వేసినట్లే ఉంచి, షటర్‌ను ధ్వంసం చేసి దొంగలు షాపులోకి వెళ్లి చోరీకి పాల్పడ్డారు. దాదాపు రూ.30 లక్షల విలువ చేసే వందకు పైగా సెల్‌ఫోన్లు అపహరణకు గుర య్యాయన్నారు. ఘటనా స్థలాన్ని సీఐ సాంబశివరావు పరిశీలించారు. సీసీ ఫుటేజీలను పరిశీలించగా నలు గురు దొంగలు షటర్ను పగులగొట్టి, గోతాలతో లోపలికి ప్రవేశించి విలు వైన సెల్‌ఫోన్లను దొంగిలించారని నిర్ధారణకు వచ్చారు. క్లూస్ టీం ఆధా రాలు సేకరించింది.

నిఘా నేత్రం.. ఇల్లు సురక్షితం

మంగళగిరి కాజాలోని వెంకటరెడ్డిపాలెంలో ఉంటున్న తోట శివశంకర్రావు భార్యతో కలిసి ఇటీవల తిరుపతి వెళ్లారు. ఊరెళ్తు న్నట్లు అతను మంగళగిరి రూరల్ పోలీసు లకు చెప్పగా.. అతని ఇంట్లో 'ఎల్‌హెచ్‌ఎం ఎస్' కెమెరా బిగించారు. కొద్ది రోజుల తర్వాత ఆ ఇంట్లోకి ఒక ఆగంతకుడు ప్రవే శించాడు. ఆ వ్యక్తి రాకను కంట్రోల్ రూం నుంచి గమనించి, మంగళగిరి రూరల్ పోలీ సులకు సమాచారం ఇచ్చారు. అదే రోజు రాత్రి గస్తీలో ఉన్న మంగళగిరి పట్టణ ఎస్ఐ నారాయణ, హెచ్‌సీ ఎస్.వందనం పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి, దొంగను పట్టుకున్నారు. ఎల్‌హెచ్‌ఎంఎస్ పనితీరుకు ఇదో మచ్చు తునక.

ప్రయోజనకరంగా ఎల్‌హెచ్‌ఎంఎస్ పోలీస్ యాప్

- చోరీల నివారణలో మేటి
- ఇళ్లల్లో నిఘా కెమెరాల ఏర్పాటుతో నిత్యం పర్యవేక్షణ

నగరంపాలెం: ఇంటి దొంగతనాలను (హెచ్‌బీ) నివారించేందుకు పోలీస్ శాఖ ఒకడుగు ముం దుకేసింది. మారుతున్న కాలానికి అనుగుణం గా ముందుకెళ్లాలనే ముందు చూపుతో యాప్‌ను రూపొందించారు. మొబైల్ ఫోన్లల్లో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్నట్లయితే చాలు. ఊరెళ్లిన దగ్గర నుంచి తిరిగి ఇంటికి వచ్చే వరకు పోలీసుల నిఘా ఉంటుంది. సరికొత్త విధానంతో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్ ఎంఎస్) ఏపీ పోలీస్ అందుబాటు లోకి వచ్చింది.

యాప్ రిజిస్ట్రేషన్, ఉపయోగించే విధానం..

- గూగుల్ ప్లే స్టోర్‌లో ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీ పోలీస్ యాప్ ఉంటుంది. దాన్ని ఇన్‌స్టాల్ చేసుకో వాలి.. తద్వారా అందులో పేరు, చిరునామా, సెల్ నంబర్ వివరాలకు సంబంధించి దరఖా స్తును పూరించినట్లయితే, దాన్ని ఆమోదిస్తూ రిజి స్ట్రేషన్ యూనిక్ ఐడీ ఇస్తారు.
- ఎప్పుడైనా ఇంటికి తాళం వేసి వెళితే.. యాప్‌లోని రిక్వెస్ట్ వాచ్‌లో ఫలానా రోజు నుంచి ఫలానా రోజు వరకు ఇంటికి తాళం వేసి వెళ్తు న్నట్లు వివరాలు నమోదు చేయాలి.
- ఫలానా రోజుల్లో ఇంట్లో ఉండటం లేదని దగ్గర్లోని పోలీస్‌స్టేషన్లల్లో ముందస్తు సమాచారం ఇవ్వాలి.
- అప్పుడు ఇంటికి పోలీసులు వచ్చి వైర్లెస్ మోషన్ కెమెరా (కెమెరా ముందు కదిలికలు కని పిస్తే రికార్డు చేసే కెమెరా)ను, మోడెం (వైఫై)ను ప్రత్యేకంగా బిగిస్తారు.
- అప్పటి నుంచి ఇల్లు పోలీసుల నిఘాలో ఉం టుంది. ఇంటికి బిగించిన కెమెరాను గుంటూరు నగరంలోని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు, ఇంటి యాజమాని మొబైల్‌ఫోన్‌కు అనుసంధానం చేస్తారు. కెమెరా ముందు ఏవైనా కదిలికలు జరిగితే వెంటనే ఫొటోలు, వీడియోను రికార్డ్ చేసి, కంట్రోల్ రూమ్‌కు పంపించే సౌకర్యం ఉం ది. ఆఖరికి కెమెరా ముందు ఈగ, దోమ కనిపిం చినా, ఎవరైనా కదిలినా, కరెంట్‌కు అంతరాయం ఏర్పడినా అలారం మోగుతుంది. ఇది చీకట్లోనూ పని చేస్తుంది. దాని పరిధిలో ఎక్కడైనా కదలిక ఉన్నట్లయితే సెన్సార్ గుర్తించి కంట్రోల్ రూంకు సంకేతాలు వెళ్తాయి. పోలీస్ సిబ్బంది అప్రమ త్తమై ఆ ఇంటి పరిధిలోని గస్తీ పోలీసులకు సమా చారం ఇస్తారు. తద్వారా దొంగలను పట్టుకుం టారు.

పోలీస్ స్టేషన్లలోనూ అవగాహన..

ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీ పోలీస్ సిస్టంను ఫోన్లల్లో ఇన్‌స్టాల్ చేసుకోవడం తెలియకపోయినా సరే..ద గ్గర్లోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే పోలీసులు అవగాహన కల్పిస్తారు. వారే ఫోన్లల్లో డౌన్‌లోడ్ చేస్తారు. ఎల్‌హెచ్‌ఎంఎస్‌పై జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రతి రోజు సుమారు 15 మందితో ఇన్‌స్టాల్ చేయిస్తున్నారు.

అందుబాటులో ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాలు



గుంటూరు, తెనాలిలో 30కి పైగా ఎల్‌హెచ్‌ఎం ఎస్ కెమెరాలు అందు బాటులో ఉన్నాయి. ఇం టికి తాళం వేసి ఏదైనా ఊర్లో ముందు తప్పనిసరిగా ఈ యాప్‌లో సమాచారం ఇవ్వాలి. పోలీసులకు కూడా సమాచారం అందించినట్లయితే ఇంట్లో ఎల్ హెచ్‌ఎంఎస్ కెమెరాలు బిగించి, రక్షణగా ఉంటారు. చోరీ జరిగిన వెంటనే దొంగలను పట్టుకునేందుకు అవకాశం ఉంది. ప్రతి ఒక్కరూ ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని, పోలీసు సేవలను సద్విని యోగం చేసుకోవాలి.

– కె.ఆరిఫ్‌హఫీజ్, జిల్లా ఎస్పీ

నూతన సంస్థల స్థాపనపై దృష్టి పెట్టాలి

- ప్రాగ్మాటిక్ సిస్టమ్స్ ఫౌండర్, సీఈఓ జి.భరత్‌కుమార్ రెడ్డి
- 'విజ్ఞాన్ లారా'లో గెస్ట్ లెక్చర్


మాట్లాడుతున్న ప్రాగ్మాటిక్ సిస్టమ్స్ ఫౌండర్, సీఈఓ జి.భరత్‌కుమార్ రెడ్డి

చేబ్రోలు: విద్యార్థులందరూ ఏదో ఒక సంస్థలో ఉద్యోగం చేయటం కంటే నూతన సంస్థల స్థాపనకు కృషి చేసినట్లైతే చాలా మందికి ఉద్యోగాలు కల్పిం చిన వారవుతారని హైదరాబాద్‌లోని ప్రాగ్మాటిక్ సిస్టమ్స్ ఫౌండర్, సీఈఓ జి. భరత్‌కుమార్ రెడ్డి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్‌ షిప్ యాస్ ఏ టూల్ టు సస్టేనబుల్ ఎంప్లాయిమెం ట్ అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భరత్‌కు మార్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రఖ్యాతి గాంచిన సంస్థలన్నీ ఒకప్పుడు చిన్న చిన్న సంస్థ లుగా మొదలుపెట్టి పెద్ద పెద్ద సంస్థలుగా రూపాం తరం చెందాయన్నారు. విద్యార్థులకు ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలు విరివిగా లభిస్తున్నప్పటికీ, ఉద్యోగ భద్రత ఎవరికీ లేదని తెలియజేశారు. ఐటీ రంగంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి సంస్థలు స్థాపించటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థు లకు నూతన ఆవిష్కరణలకు ఎటువంటి ఆర్థిక సహాయం అందజేస్తుందో తెలిపారు. లారా కళాశాల ప్రిన్సిపాల్ కె.ఫణీంద్ర కుమార్ తదిత రులు పాల్గొన్నారు.